# శాంతి భద్రతల పరిరక్షణలో మనమే నంబర్ వన్

● రాష్ట్ర సాధన ఉద్యమంలో పోలీస్ కిష్టన్న త్యాగం మరువలేనిది : రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్


సురక్ష ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల, ఎంపీ మన్నె, కలెక్టర్, ఎస్పీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త :** రాత్రనక, పగలనక ప్రజల సేవకై కష్టపడ పని చేసే పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సురక్ష దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పనపల్లి ఫ్లై ఓవర్ వద్ద భారీ వాహన ర్యాలీని బెలూన్లు ఎగురవేసి, జెండా ఊపి మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. అశేషంగా హాజరైన పోలీసులు, పట్టణ ప్రజలు బైక్‌లు, కార్లు, ఇతర వాహనాల్లో ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడవునా ప్రజలకు మంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ కదిలారు. ర్యాలీ అప్పనపల్లి, ఎనుగొండ, షాషాబ్‌గుట్ట, న్యూటౌన్, బస్టాండ్ సర్కిల్ మీదుగా తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. తెలంగాణ చౌరస్తాలో మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో 24 గంటల 365 రోజులు సేవలు అందించిన పోలీసులకు అప్పుడు కనీసం ఒక్కరోజు కూడా విశ్రాంతి తీసుకునే అవకాశమే గత పాలకులు ఇవ్వలేదని రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసులకు ఉద్యోగ బాధ్యతల విషయంలో ఎంతో వెసలుబాటు లభించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు హోంగార్డులకు నెలకు కేవలం రూ.5 వేల వేతనం ఏర్పడిన తర్వాత వారికి రూ. 30 వేల జీతం వస్తున్నదని అన్నారు. 2014కు ముందు హైదరాబాద్ నగరంలో ఎప్పుడు కర్ఫ్యూ ఉంటుందో తెలియని భయంకరమైన పరిస్థితులు ఉండేవని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాజకీయాల కోసం, ముఖ్యమంత్రిని మార్చడం కోసం మతకలహాలు సృష్టించి అశాంతిని రాజేసేవారని అన్నారు. మహబూబ్‌నగర్‌లోనూ అలాంటి వాతావరణం ఉండేదన్నారు. లక్షల కెమెరాలతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సింగపూర్‌లో ఆదర్శంగా తీసుకుని ఏర్పాటు చేసిన నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థ ప్రపంచంలోనే ఎక్కడా లేనిస్థాయిలో రూపుదిద్దుకుందన్నారు.

**అప్పుడు ఎస్పీని కలిసేందుకు కూడా కష్టమే...** సమైక్య రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో ఎంతో పెద్దదని, అలాంటి పరిస్థితుల్లో కనీసం జిల్లా ఎస్పీని, కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించేందుకు కూడా అవకాశం కూడా లభించేది కాదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఇప్పుడు చిన్న జిల్లాల ఏర్పాటుతో శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో సులభతరమైందన్నారు. నిరంతరం ప్రజాసేలో ఉండే పోలీసులు ఇంట్లో ఉండే బాధలు ఎవరికి తెలియదన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు తప్పు చేసిన కఠినంగా శిక్షించాల్సిందేనని మంత్రి పేర్కొన్నారు. చిన్నారులు, మహిళలపై వేధింపుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎక్సైజ్ పోలీసులు కుటుంబాలు అరికట్టడంలో కీలకపాత్ర వహించారని ఆపద సమయంలో అగ్నిమాపక పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని తెలిపారు.

**రాష్ట్ర సాధనకోసం పోలీస్ కిష్టన్న అమరుడయ్యారు :** తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలు బాగుపడతారని, బడుగు బలహీన వర్గాలకు మంచి రోజులు వస్తాయని పోలీస్ కిష్టన్న ఉద్యమంలో అమరుడయ్యాడని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన తర్వాత ఉప ఎన్నికల్లో కొందరి ఓటములతో స్తబ్దత వచ్చిన తరుణంలోనే 14 ఎఫ్ ద్వారా హైదరాబాద్‌ను గుప్పిట పెట్టుకునాలని సమైక్యవాదుల కుట్రకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పోలీసు సోదరుల సహకారం మరువలేనిదని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాతే సిద్దిపేట సమావేశం కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపి మన్నెశ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డా. సి. లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ఇ. రవినాయక్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ మహేష్, సిఐలు రాజేశ్వర్‌గౌడ్, ప్రవీణ్, స్వామి ఉన్నారు.





మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


## నేడు దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం

- అన్ని రంగాలలో సమూల మార్పులు
- విద్య, వైద్యం, సంక్షేమ, ఉపాధి రంగాలు దేశానికే దిక్సూచి
- ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి వివరించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


నాగవరం తండాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** ఒకనాడు అకలితో అలమటించి, వలసలకు నిలయమైన రాష్ట్రం నేడు దేశానికి అన్నపూర్ణగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం నాగవరం తండా వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 9 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యమైందని అన్నారు. ప్రణాళి కాబద్ధంగా అన్ని రంగాలలో సమూల మార్పులు, రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు, సాగునీరు రైతన్నల రాత మార్చాయని అన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ, ఉపాధి రంగాలు దేశానికి దిక్సూచిలా నిలిచాయని అన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ , ఉపాధి రంగాలు దేశానికి దిక్సూచిలా నిలిచాయని తెలిపారు. అందుకే దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ పట్ల ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారంటూ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ తరహా పాలన , పథకాలు కావాలని ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ సాధించిన విజయాలకు తార్కాణాలు, ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి వివరించాలని మంత్రి పిలుపునిచ్చారు.

## మార్పు కోసం ప్రజల ఎదురు చూపు

- ప్రజా సేవకులా.. పెత్తందారులా..?
- తెలంగాణలో పోలీసుల రాజ్యం.
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క


పీపుల్స్ పాదయాత్రలో భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9ఏళ్లు గడుస్తున్న బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, రైతులు నానా ఇబ్బందులకు గురై అవస్థలు పడుతున్న పాలకులు మాత్రం స్వలాభ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చేరుకున్న పీపుల్స్ పాదయాత్రకు గ్రామ ప్రజలు డప్పు వాయిధ్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం కల్లబొల్లి మాటలు చెప్పి నీళ్లు, నిధులు నియమాకాలు అనే పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చకుండా విస్మరించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నేరవేర్చామని, ప్రజా ప్రతినిధులను, పాలకులను కోరగా మమ్మల్నే ప్రశ్నిస్తారా అంటూ యువకులు, ప్రజలపై పోలీసులతో లాఠీ చార్జ్ చేయించి భయబ్రాంతులకు గురి చేసి పాలన కొనసాగించడం ప్రజాస్వామ్యామా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సేవలు అందించాల్సిన పాలకులు పెత్తందారులా ప్రవర్తిస్తూ ప్రజలను తమ బానిసలుగాచూస్తూ తమపబ్బం గడుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ లక్ష్యాలను నేరవేర్చకుండా విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న ఆగ్రహాన్ని పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజలు బయటకు వెళ్లగక్కుతున్నారన్నారు. కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వ బాధితులు ఏకమై మార్పు కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. పెత్తందారుల పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజలు తిరుగుబాటు చేసి ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకోవడానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని 100 సీట్లలో గెలిపించడానికి సిద్ధమయ్యారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో పోలీసుల రాజ్యం నడుస్తుందని, ప్రశ్నించే అవకాశం లేకుండా స్వేచ్ఛను హరిస్తూ ప్రశ్నించే గొంతుకుల పట్ల పోలీసులు, రెవెన్యూ శాఖల వేధింపులు పెరిగిపోయాయని, ఇలాంటి దుర్మర్గామైన పాలన తెలంగాణలో అవసరమాఅని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన కేసీఆర్ ఐటీడీఎ ప్రాజెక్టు అధికారి లేకపోవడంతో రూ.1.50కోట్లు వెనక్కి వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. నేటికి కాంగ్రెస్‌పాలనలో పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను అగ్గిపెట్టెలే అని ఎద్దేవా చేసిన కేసీఆర్ హౌసింగ్ కార్పొరేషన్‌ను ఎత్తివేయడమేమిటని ప్రశ్నించారు. చెన్నకేశవ, ఉమా మహేశ్వర ప్రాజెక్టులను గతంలో నిధులు ఇచ్చామని సూచించి, ఇటీవల క్యాబినెట్ ఆమోదంపొందిందని చెప్పడం విడ్డూరంగా మారిందన్నారు. క్యాబినేట్ ఆమోదం పొందినటువంటి మార్కండేయ ప్రాజెక్టు, కొడంగల్ ప్రాజెక్టు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, 3 ఎకరాల భూమి, ఎస్టీ రిజర్వేషన్, మైనార్టీ రిజర్వేషన్లు అమలవుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నరకాసురుడిలా ప్రవర్తిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ అందినకాడికి దోచుకుంటున్న ఎమ్మెల్యేను ఈ ప్రాంతం నుంచి తరిమికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసీ చెక్కుల అందజేత



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకోలేని నిస్సహాయస్థితిలో ఉండిప్రాణాలు కోల్పోతున్న వారిని బ్రతికించాలనే ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన రాజుకు రూ.95వేల ఎల్ఓసీ, తెల్కపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన సుశీల చికిత్స కోసం రూ.2లక్షల ఎల్ఓసీలను మంజూరు చేయించి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏరువాక సాగారో రన్నో చిన్నన్న

- ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు
- ప్రారంభమైన వ్యవసాయ సేద్యం పనులు
- పాడి పశువులకు పూజలు చేసిన అన్నదాతలు

**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏరువాకపౌర్ణమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి ఏడాది ఈ ఏరువాక పౌర్ణమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే సంప్రదాయ రీతిలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఈ వేడుకలను జిల్లా ప్రజానీకం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా అన్నదాతలు పాడి పశువులకు ప్రత్యేక పూజలు చేసి వ్యవసాయ సేద్యానికి శ్రీకారం చుట్టారు. పంటలు బాగా పండి అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని వేడుకున్నారు. ఎద్దుల బండ్లతో పాటు, ఎద్దులకు రకరకాల రంగులతో ముస్తాబు చేశారు. పశువులను కట్టేసే గాటిలకు కూడా బొట్లు పెట్టి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శుభదినాన ఏరువాక ప్రారంభించే అన్నదాతలకు సిరులపంట పండుతుందని వారి ప్రగాఢ విశ్వాసం. అందుకే ఈ రోజు వ్యవసాయానికి రైతన్నలు శ్రీకారం చుట్టారు.

**ఏరువాక విశిష్టత:** ఏరువాక సాగారో రన్నో చిన్నన్న నీ కష్టమంతా తీరునురో రన్నో చిన్నన్న ఈ పాట తెలియని తెలుగు వారుండరు. ఈ పాటలో ఏరు వాక అనేక పదానికి అర్థం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆధునిక యుగంలో జీవించే వారికి పెద్దగా తెలియకపోయినా పల్లెల్లో నివసించిన ప్రతి ఒక్కరికి ఈ పండగ విశిష్టత బాగా తెలుసు. ఏరు అంటే ఎద్దులను కట్టి దుక్కి దున్నుటకు సిద్ధపరిచిన నాగలి. అన్నదాతలకు, రైతు సోదరులకు అత్యంత ప్రియమైన పండగ ఏరువాక పౌర్ణమి. ప్రతి ఏడాది జ్యేష్ట శుద్ధ పౌర్ణమినాడుజరుపుకునే ఈ పండగను రైతన్నలు అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**వ్యవసాయ పనులకు శ్రీకారం:** ఏరువాక పౌర్ణమిరోజు అన్నదాతలు వ్యవసాయానికి శ్రీకారం చుడతారు. ఏరువాక పండగ రోజున రైతన్నలకు వ్యవ సాయ పనుల్లో చేదోడు, వాదోడుగా ఉంటూ కాలి అందియలు ఘల్లు ఘల్లు మని గంటలు మ్రోగించుకుంటూ ధాన్యలక్ష్మి ఇంటికి తీసుకువచ్చే బసవన్నలను శుభ్రంగా కడిగి, ఎద్దుల కొమ్ములకు వివిధ రంగులు పూసి, వాటి మెడలో కొత్త గంటలు, రంగుల పూసలు, పూలతో నిండిన దిష్టి తాళ్లతో అలంకరిస్తారు. తర్వాత మంగళ వాయిద్యాలతో పొలాల వద్దకు వెళ్లి భూమిని దుక్కిదున్ని ఏరువాకలో ప్రారంభిస్తారు. ఈ ఏరువాక పండగ అతి ప్రాచీనమైనది. పూర్వం శ్రీ కృష్ణదేవరాయ సార్వభౌముడు రైతన్నల కృషిని అభినందించి తగిన రీతిలో రైతు సోదరులను ప్రోత్సహించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అలాగే శుద్ధోధన మహరాజు ఆనాడు కపిలవస్తులు లాంఛనంగా ఈ ఏరువాకను ప్రారంభి స్తూ ఒక బంగారు రంగు నాగలిని కర్షకులకు అందిం చినట్లు గాథలు చెబుతు న్నాయి.



ఏరువాక అంటే దుక్కిదున్నుట ప్రారంభం. అంటే వ్యవసాయం ప్రారంభం, పొలంలో పంటపండి చేతికి వస్తేనే కదామన కష్టాలు తీరేది. ఎందుకంటే మనది వ్యవసాయ ప్రధాన దేశం. అందుకే మన దేశంలో వ్యవసాయా న్ని ఓ పవిత్ర కార్యంలా, తపస్సులా చేస్తారు. మాన వాళి ఆఖరి తిరిచే చల్లని భూమాత, తల్లి గుండెలపై నాగలి గుచ్చి, దుక్కిదు న్నడం రైతన్నకు బాధాక రమైన విషయమే. అయినా బతకాలంటే దు:చదున్నక తప్పదు. వ్యవ సాయ ప్రారంభానికి ముందు భూమిపూజ చేసి ఆ తల్లి ఆశీస్సులు ఆదుకునేందుకు చేసే పండగ ఈ ఏరువాక పౌర్ణమి వేడుక. తొలిసారిగా భూక్షేత్రంలో నాగలిని కదల్చడానికి ముందు భూమిపూజ చేయాలని ఋగ్వేదం వివరిస్తుంది. ఆ భూపూజ కూడా జ్యేష్ట పౌర్ణమినాడు జరపాలని శాస్త్ర నిర్ణయం. అందుకే జ్యేష్టపౌర్ణమిని ఏరువాక పున్నమి పర్వదినంగా రైతాంగం జరుపుకుంటారు. నిజానికి ఈ పండగ రైతన్నల పండగ. ఈ పండగ రోజు ఎద్దులకు శుభ్రంగా స్నానం చేయించి వాటి కొమ్ములకు వివిధ రంగులు పూసి మెడకు, కాళ్లకు గంటలు కట్టి అలంకరిస్తారు. అలాగే పొలం పనులకు ఉపయోగించే నాగలిని కడిగి రంగులతో రంగు రంగు పువ్వులతో అలంకరించి ఎద్దులకు, నాగలికి, భూమాతకు పూజ చేసి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి పెద్దలకు పొంగలిని ఆహారంగా పెడతారు. అనంతరం పొలాల వద్దకు వెళ్లి భూమాతకు నమస్కరించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భూమిని దున్నడం ప్రారంభిస్తారు. ఏరువాక పౌర్ణమినాడు ఇలా ఈ విధంగా చేయడం వల్ల ఈ ఏడాది అంతా పంటలు సమృద్ధిగా పండుతాయని కర్షకుల నమ్మకం. ఈ విధంగా చేయడం వల్ల వ్యవసాయం, పశుసంపద వృద్ధి చెందుతుందని రైతుల విశ్వాసం. అందుకే జిల్లాలో ఈ పౌర్ణమి వేడులకను అన్నదాతలు ఘనంగా నిర్వహిస్తారు.

## ధాన్యం కొనుగోలు చేయండి

- జడ్చర్ల పత్తి మార్కెట్ వద్ద రైతుల ఆందోళన


రైతుల ఆందోళనతో నిలిచిన వాహనాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** వర్షానికి ధాన్యం తడిసిపోతున్నదని, సకాలంలో లోడింగ్ చేయాలని రైతులు ఆందోళనకు దిగారు. జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డు వద్ద ఆదివారం కల్వకుర్తి ప్రధాన రహదారిపై రైతులు భైఠాయించారు. వారం రోజులగా రైతులు తీసుకొచ్చిన ధాన్యం ప్రాథమిక వ్యవసాయ సంఘాలు ఆధ్వర్యంలో కొనుగోలు చేసి ధాన్యాన్ని తరలించాల్సి ఉన్నది. సకాలంలో లారీలు లేనికారణంగా లోడింగ్ చేయకపోవడంతో వడ్లు వర్షానికి తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమి లేక రోజుల తరబడి ధాన్యాన్ని కాపాడుకోవడానికి మార్కెట్ యార్డు వద్దే పడిగాపులు కాయాల్సి వస్తున్నది. ధాన్యం కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు కూడా ఇవ్వకపోవడంతో వర్షానికి ధాన్యం తడుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయస్థితలో ఉండిపోయారు. ఇప్పటికైనా కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలని కల్వకుర్తి జాతీయ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. సుమారు గంటన్నర సేపు ఆందోళన చేయడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. తమకు న్యాయంచేయాలని, సంబంధిత అధికారులు స్పందించేవరకు ఆందోళన విరమించమనిభీష్మించి కూర్చున్నారు. పోలీసులు అక్కడకు చేరుకొని రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**అయిజ, జూన్ 04 ప్రభాతవార్త :** పట్టణంలోని భారత్‌నగర్ కాలనీకి చెందిన శేఖర్‌గౌడ్‌కి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే అబ్రహం నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారికి చెక్కును అందజేశారు. అనంతరం వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేదుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. యావత్ భారతావనిలో లేనటువంటి ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు కావడం అదృష్టమన్నారు. వారివెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు, రైతుసంఘం నాయకులు మేకల నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ ర్యాలీ

- ఫ్రెండ్లీ పోలీస్ విధానం, షీ టీమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు భద్రత భరోసా : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మహిళా విద్యార్థులు తమ భద్రతకై కరాటే కుంగ్‌ఫూ లాంటి స్వీయ రక్షణ విద్యలను నేర్చుకోవాలి : వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు పూర్తి నమ్మకాన్ని కలిగిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ద్వారా ఉదయం సురక్ష దినోత్సవ ర్యాలీ ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి విజయవంతం చేసినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తో కలిసి ప్రారంభించారు. ఈ పోలీస్ వాహన ర్యాలీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి మొదలై శంకర్ గంజ్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా రామాలయం, మర్రికుంట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎస్పీ ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్లఒ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆయుధాలు ప్రదర్శన, ఫింగర్ ప్రింట్ కమ్యూనికేషన్, ఐటి తదితర నూతన సాంకేతిక పరికరాల ప్రదర్శన , ట్రాఫిక్, బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ..తెలంగాణ ఏర్పడ్డాక పోలీస్ శాఖ ఆధునాత సాంకేతిక పరికరాలు, ఆధునిక వాహనాలు సమకూర్చుకుని భద్రత విషయంలో బలంగా తయారైందన్నారు. ఎక్కడ అఘాయిత్యాలు, అన్యాయాలు జరిగిన క్షణాల్లో పసిగట్టి దోషులను పట్టుకునే పరిజ్ఞానం సంపాదించి ప్రజలకు గట్టి భరోసాను అందిస్తుందని కొనియాడారు. అనంతరం వ్యవసాయ, ఇంజనీరింగ్, వైద్య కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వివిధ రకాల టెక్నాలజీని అమలు పరుస్తు, ఫ్రెండ్లీ పోలీస్ విధానం ద్వారా, షీ టీమ్స్ ఏర్పాటు చేయడం ద్వారామహిళలకు భద్రత భరోసా కల్పిస్తున్నారని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల ద్వారా ప్రజలు మోసపోకుండా పోలీస్ శాఖ ద్వారా వారికి అవగాహన కలినపంచి సైబర్ నేరాలను అరికడుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుత టెక్నాలజీని అమలు పరుస్తు దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, మహిళా విద్యార్థులు తమ భద్రతకై కరాటే కుంగ్‌ఫూ లాంటి స్వీయ రక్షణ విద్యలను నేర్చుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని ఆమె అన్నారు. పోలీస్ శాఖ ద్వారా మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నారని, సోషియల్ మీడియా, సైబర్ నేరాలకు ఎవరు మోసపోవద్దని, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సురక్ష దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు


జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది

## అభాగ్యులకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

-ఎంపీ పోతుగంటి రాములు



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**అచ్చంపేట, జూన్04 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకోలేని నిస్సాహాయ స్థితిలో ఉండి ప్రాణాలు కోల్పోతున్న వారిని బ్రతికించాలనే ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత లబ్ధిదారులకు అందించారు. వంగూరు మండలం గాజర గ్రామానికి చెందిన నారాయణరావుకు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంపీ



సీఎం సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీ రాములు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** ఈ నెల 6న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభ ప్రాంగణాన్ని ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సభకు ఎలాంటి ఆటంకం కలుగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు



**అచ్చంపేట, జూన్04 ప్రభాతవార్త:** బల్మూర్ మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో కలిసిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారం భించనున్నారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హాజరుకావాలని ఎస్పీ కె.మనోహర్ స్వయంగా ఆహ్వానించారు.

## మర్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా మున్సిపాలిటి పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగరి శేఖర్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకరిషతులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## రెండు బైక్‌లు ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రెండు బైక్‌లు అతివేగంగా ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని పలువురు పేర్కొన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొనిగాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి జన్మదినోత్సవం

**కల్వకుర్తి, జూన్ 04 ప్రభాతవార్త:** ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఏఐసీసీ సెక్రటరి బి.హన్మంత్‌రావు పాల్గొని వంశీచంద్‌రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే తథ్యంగా ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో నాయకులు మల్లెపల్లిజగన్, రోహిణిరెడ్డి, కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పాండుగౌడ్, స్వామి, గోపాల్, కరణ్, శ్రీను, జంగయ్య, గణేష్‌నాయక్, మొహమ్మద్, రఫి, సంతోష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ అసత్య ప్రచారాలను నమ్మొద్దు

- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూన్ 04 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో ఒరిగేదేమి లేదని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో నిర్మాణాత్మకంగా సలహాలు ఇస్తే బాగుంటుందని, దిగజారుడు మాటలు సరైనవి కావని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీది కమీషన్ల సంస్కృతి అని, కమీషన్లకు కక్కుర్తి పడి ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేయని ప్రతిపక్ష కాంట్రాక్టర్లని ఆయన విమర్శించారు. నోటుకు ఓటు కేసులో దొరికిన దొంగ పౌండ్స్ కోసం అమెరికా పర్యటనలో ఉన్నారని, భట్టి అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. 5 టీఎంసీల రిజర్వాయర్ ఆమోదం పొంది ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తున్నామని, ప్రజాస్వామ్యంలోఎవ్వరుఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉనికి, సహనం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు పోకల మనోహర్, నర్సింహ్మాగౌడ్ ఉన్నారు.

# ఇవి దశాబ్ది ఉత్సవాలు కావు నవాబ్ది ఉత్సవాలు

- -ప్రభుత్వ ఉద్యోగులను, అధికారులను సొంత పార్టీ కార్యకర్తలుగా ఉపయోగించుకోవడం ప్రభుత్వ సిగ్గుమాలిన చర్య
- త్వరలో రాష్ట్రంలో కేసీఆర్ విమోచన దినం నిర్వహించడం తథ్యం
- డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణరాష్ట్ర దశాబ్ది ఉత్సవాలపై తీవ్రస్థాయిలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతు బీమా వయసు 58 ఏళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగి మాదిరి 63 ఏళ్లకు పెంచాలని, అలాగే ప్రతి చెరువు వెనకాల ఉన్న పంట కాలువలను సిమెంట్‌లైనింగ్ చేయాలని కోరారు. రైతుబంధు ఇస్తు సబ్సిడీ విత్తనాలు, రైతు పనిముట్లు తాటిపారాలు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అలాగే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా సరైన సమయంలో రైతు అకౌంట్లో డబ్బును జమ చేయాలని ఇచ్చిన హామీ పరంగా రుణమాఫీ పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నవాబ్ది ఉత్సవాలలో ప్రభుత్వ ఉద్యోగులను అధికారులను సొంత పార్టీ కార్యకర్తలుగా ఉపయోగించుకోవడం ప్రభుత్వ సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నారు. ఉపాధి కూలీలను దశాబ్ది ఉత్సవాలలో వారి వారి పనులు మాన్పించి దశాబ్ది ఉత్సవాలకుఉపయోగించుకోవడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్‌తోపాటు జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్వతాలు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జాన్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మన్యంకొండ, ఎస్టీసెల్‌నాయకులు ఎల్లన్న, సీనియర్ టీఎస్టీయుసీనాయకులు నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ కుమార్, పురుషోత్తం యాదవ్ పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా కల్యాణమహోత్సవం

- -సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- -అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- -భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు



అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న ఛైర్మన్ అళహరి మధుసూధన్‌కుమార్

**దేవరకద్ర, జూన్04ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్ర ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చినభక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తులహరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారుమోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంప తుల తలంబ్రాలఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలనునిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



కల్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు:** మన్యంకొండలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈట శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణ రెడ్డి, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర తెలుగు మహిళా పోరాటం వల్లే మహిళా కమిషన్ ఏర్పాటు

- మహిళా ప్రజా ప్రతినిధులు స్వతంత్ర నిర్ణయాలతో ప్రజలకు సేవ చేయాలి : రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద



నందిమల్ల శారదను సన్మానిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** ఆదివారం రెండవసారి రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నందిమల్ల శారదను తెలుగు దేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిమల్ల శారద మాట్లాడుతూ...మహిళా సమస్యలపై రాష్ట్ర తెలుగు మహిళా కమిటీ గట్టిగా పోరాటం చేయడం జరిగిందని అన్నారు. తమ పోరాటంలో భాగంగానే క్యాబినెట్‌లో మహిలలకు స్థానం కల్పించారని, మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేయడం వల్ల మహిళల హక్కులు కాపాడుటకు మహిళా కమిషన్ కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు సేవచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు షకీలారెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి దస్తగిరి, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి ఎండి గౌస్, పట్టణ అధ్యక్షులునందిమల్ల అశోక్, వహీద్, హోటల్ బాలరాం, ఖాదర్, బాలరాజు, గంధంకృష్ణయ్య, కొత్త గొల్ల శంకర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్..

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి



గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, జూన్04 ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఉదయం సమయంలో గ్రామస్తులతో మాట ముచ్చట, అప్యాయతతో పలుకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు మార్నింగ్ వాక్ కార్యక్రమానికి పూనుకున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారి సమస్యలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, విద్య, వైద్యం, ఉపాధి అనేనినాదంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎల్లమ్మ, మాజీ ఉప సర్పంచ్ అల్లాజీ, వార్డు సభ్యులు ఆనంద్, వెంకటయ్య, బాలస్వామి, రవి, శ్రీను, యశ్వంత్, అశోక్, ఫౌండేషన్ సభ్యులు శేఖర్ తదితరులు ఉన్నారు.

# సంస్కృత అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయండి

- తెలంగాణ ప్రైవేటు లెక్షరర్స్ సంఘం అధ్యక్షుడు కట్ట శేఖర్



**వీపనగండ్ల, జూన్4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సంస్కృత విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ ప్రైవేటు లెక్షరర్స్ సంఘం అధ్యక్షుడు కట్ట శేఖర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , డిగ్రీ కళాశాలలో సంస్కృత సబ్జెక్టును తప్పనిసరిగా లాంగ్వేజ్ సబ్జెక్టుగా చేయాలని అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సంస్కృత అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రైవేటు కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్స్ కి 12 నెలల జీతం ఇచ్చేటట్లుగా కళాశాల యాజమాన్యానికి ఇంటర్మీడియట్ అధికారులు సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 2023-24 విద్యా సంవత్సరం మొదలైన సందర్భంగా ప్రైవేటు యాజమాన్యాలు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం లెక్చరర్స్‌కు తగిన క్లాసులు ఇవ్వాలని, అదే విధంగా అర్హులైన సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఇంగ్లీష్, సెకండ్ లాంగ్వేజ్ లెక్చరర్స్ కి విద్యా సంవత్సరం మొత్తం 12 నెలల జీతం ఇవ్వాలని ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాన్ని కోరారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శిగా సురేష్ యాదవ్ నియామకం



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందుకుంటున్న సురేష్ యాదవ్

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** రాజ్యసభ ఎంపీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదివారం హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో సురేష్ యాదవ్‌ను వనపర్తి జిల్లా కార్యదర్శిగా నియమిస్తు నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ... 45 ఏళ్ల బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తు ఆర్.కృష్ణయ్య విజయం సాధించారని ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం పాఠశాలలు, కాలేజీ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడం, మున్సిపాలిటీ గ్రామ పంచాయతీ ఎలక్షన్‌లో రిజర్వేషన్లు పెట్టించడం బడుగు బలహీన వర్గాల కోసం స్కాలంషిప్‌లో పెట్టించడం ఇలా ఎన్నోపోరాటాలు చేసిన ఘనత కృష్ణయ్యది రానున్న కాలంలో బీసీ యువత ఉద్యమాలు చేసి బీసీలకు చట్టసభల్లSecond 50 శాతం రిజర్వేషన్ సాధించడంలో భాగంగా మాపై నమ్మకం ఉంచి మాకు ఈ బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.అరవింద్ స్వామి, జిల్లా నాయకులు బాలు, రమేష్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తాం

**వీపనగండ్ల, జూన్4, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ అన్ని గ్రూపులకు అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మా కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా అనుభవజ్ఞులైన సిబ్బందితో విద్యను అందిస్తున్నామని, ఉచితంగా స్టడీ మెటీరియల్, బస్ పాస్ సౌకర్యం అందిస్తామని ఈ అవకాశాన్ని పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మా కళాశాలలో అడ్మిషన్స్ తీసుకోవాలని వారన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. జూన్ 1తేదీ నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం అయ్యాయని వారు తెలిపారు.

## 100 పడకల ఆసుపత్రికై నిరసన దీక్ష



నిరసన దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు

**కల్వకుర్తి, జూన్ 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని కల్వకుర్తి బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వాసుపత్రి ముందు నిరసన దీక్షను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి సందర్శించి మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం ఉద్యమాలతో సాధ్యమవుతుందన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నిర్లక్ష్యంతోఈ ప్రాంత సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కల్వకుర్తి పట్టణం గుండా 3 జాతీయ రహదారులు ఉన్నప్పటికి సరైన వైద్య సదుపాయం లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇతర నియోజకవర్గాల్లో 100 పడకల ఆసుపత్రి పూర్తైతే కల్వకుర్తిలో పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయన పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రిని నిర్మించే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాఘువేందర్‌గౌడ్, మొగిలి దుర్గప్రసాద్, సూర్య కృష్ణగౌడ్, నర్సింహ్మా, నర్సింహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్, నిరంజన్‌గౌడ్, సురేందర్‌గౌడ్, అభిలాష్‌రెడ్డి, పర్వతాలు, బాలస్వామి ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



బుచ్చరావు, మృతి చెందిన ప్రధానోపాధ్యాయులు (ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా మున్సి పాలిటి పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యా యుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బడి బాట కార్యక్రమానికి హాజరై నాగర్‌కర్నూల్ నుంచి మేడిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న బుచ్చరావు ఎండబెట్ల గ్రామం వద్ద తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వారహం ఢీకొనడంతో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులుచేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసులు సురక్షిత దినం నిర్వహించుకొని ప్రభుత్వం నిర్వహించినటువంటి పాట్రో కార్స్, బ్లూ కోర్టు వాహనాలతో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్‌తో పాటు సివిల్ అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ మెతిలాల్, అదనపు డీఎస్పీలు, సీఐలు 200 మంది సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మనోహర్ మాట్లాడుతూ నాడు... నేడు పోలీసులకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజల ముందు వివరించారు. సురక్ష ర్యాలీలో కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి బాధ్యత వహించాలి

- ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** ఒడిస్సా బాలాసోర్ వద్ద కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ అన్నారు. ఈ ప్రమాదానికి గురైన 294 మంది కుటుంబాలకు మాదిగ ఉద్యోగుల సమైఖ్య జాతీయ కమిటీ నుండి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. అదే విధంగా మృతి చెందిన వ్యక్తుల ప్రతి కుటుంబంలో ఒకరికి రైల్వే శాఖలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, తక్షణ సాయంగా ప్రతి కుటుంబానికి 25 లక్షలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈప్రమాదంలో గాయపడిన దాదాపు వెయ్యి మందికి పైగా క్షతగాత్రులకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సాయం అందించడంతో పాటు 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని ఇకమీదట భవిష్యత్తులో రైల్వే శాఖలో ఇలాంటి ఘోర రైల్వే ప్రమాదాలు జరగకుండా రిస్క్ అండ్ సేఫ్టీ కొలమానాలు విశ్లేషించి అత్యాధునిక సేఫ్టీ విధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు.

# హామీలు నెరవేర్చకుండా ఉత్సవాలా..!

## - బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉత్సవాలు జరపడం ఎంతవరకు సమంజసమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తరఫున ఉత్సవాలు జరపాలని ఆదేశాలు జారీ చేశారని ఏం సాధించారని ఉత్సవాలు జరుపుతారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుకే ఉందని, అక్రమ అరెస్టులు చేయడానికి ఇష్టారీతిగా పోలీస్ యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎవరు సరక్షితంగా ఉన్నారని సురక్ష దినోత్సవం జరుపుతున్నారన్నారు. పోలీసులకు రకరకాల ఒత్తిడులకు గురి చేస్తుందని వారు సరిగా విధులు కూడా నిర్వర్తించలేని పరిస్థితి ఉందన్నారు. నేడు రాష్ట్రంలో మహిళల పరిస్థితి దారుణంగా ఉందని, ఎన్ని హత్యలు, అత్యాచారాలు, ఎన్ని సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. యువకులు ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఏ ఒక్క వర్గం కూడా పూర్తి స్థాయిలో లబ్ధిపొందలేదన్నారు. రాష్ట్రంలో ఒక్కక్కరికీ ఓ న్యాయం జరుగుతుందన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ నుంచి జూబ్లి హిల్స్ పబ్ కేసు వరకు సాక్ష్యాలు ఎలా తారుమారు చేశారో అందరికీ తెలుసన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రత విషయంలో హోంమంత్రికి ఎలాంటి అవగాహన లేదని, కనీసం ఎన్ని పోలీస్ స్టేషన్లు ఉన్నాయో కూడా ఆయనకు తెలి యని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరికీ ప్రశ్నించే హక్కు లేదన్నారు. అంతటా అణచివేత ధోరణి కొనసాగుతుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వని పరిస్థితి తీసుకొచ్చినందుగా ఉత్సవాలుజరిపేది అని ప్రశ్నించారు. సంబురాల్లో ప్రజలు ఎక్కడా పాల్గొనడం లేదని, కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటే అంది ఉత్సవాలు కావని ప్రభుత్వం గమనించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థకు ఏం న్యాయం చేశారు

● తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అంటూ ఉద్యోగాన్ని సైతం వదులుకున్న పోలీసులు గుర్తున్నారా?

● ఎర్రవల్లిలో దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ బీఎస్పీ నాయకుల నిరసన



దశాబ్ది ఉత్సవాలను నిరిసిస్తూ మాట్లాడుతున్న జిల్లా బీఎస్పీ ఇంఛార్జ్ ఎంజి కృష్ణ

**ఇటిక్యాల, జూన్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ నినాదాన్నే నెత్తినేసుకుని వాళ్ల ఉద్యోగులు సైతం వదులుకున్న పోలీసులు గుర్తుకున్నారా అని సీఎం కెసిఆర్‌ను బీఎస్పీ నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వం జూన్ 2వ తేదీనాటికి తెలంగాణ ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను 20 రోజలపాటు నిర్వహిస్తుండడంతో ఆదివారం బీఎస్పీ నాయకులు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ బీఎస్పీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు బి. మహేష్, నియోజకవర్గ ఇంఛార్జి మధుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్ మాట్లాడుతూ పోలీసులకు ఏం న్యాయం చేశారని శతాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని వారు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రశ్నించారు. పోలీస్ బందోబస్తు లేకుండా ఎమ్మెల్యేలు, మంత్రులు బయటికి రాగలరా అని ప్రశ్నిస్తూ అదేవిధంగా పోలీసులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ టిఎ, డిఎలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 18 వేల మంది హోంగార్డులను రెగ్యులర్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పి మోసం చేసిన కెసిఆర్ ఏ విధంగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని ఆరోపించారు. 2009, 2012 బ్యాచ్ ఎస్ఐలకు ఇప్పటివరకు పదోన్నతులు ఎందుకు ఇవ్వలేదని పోలీస్ సంక్షేమానికి గత పదేళ్ల నుండి ఎన్నికోట్లు ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాక పోలీసులకు ఇంక్రిమెంట్ ప్రమోషన్ సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఉద్యోగం త్యాగం చేసిన బహుజన బిడ్డ డీఎస్పీ నళినిని ఎందుకు మళ్లీ విధుల్లోకి తీసుకోలేదని ప్రశ్నించారు. ట్రాఫిక్ పోలీసుల పట్ల ప్రభుత్వం తీసుకున్న ఆరోగ్య జాగ్రత్తలు ఏమిటోప్రజలకు చెప్పాలని ఈ విధంగాఎన్నో రంగాలలో పోలీసులను మోసం చేస్తూ తిరిగి పోలీసులతో ఉత్సవాలు జరిపిస్తున్న కెసిఆర్ మీకు ఇది ఎంతవరకు సమంజసమని బీఎస్పీ నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామిని సుంకన్న, నియోజకవర్గ సెక్రెటరీ కోళ్ల మోహన్‌రాజ్, ఇటిక్యాల మండల అధ్యక్షులు తిరుపాల్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. ఉపేందర్, మండల సెక్రెటరీ ఎ. లక్ష్మన్న, వడ్డేపల్లి మండల అధ్యక్షులు లక్ష్మన్న, కన్వీనర్, జలంధర్, దస్తగిరి, రాజోలి మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, అలంపూర్ మండల అధ్యక్షులు నాగరాజు, బీసన్న, యువరాజు, మణిరత్నం, యోసేపు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష దినోత్సవంలో దేవరకద్ర యువత



సిఐ, ఎస్సైలతో దేవరకద్ర యువకులు

**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో ఆదివారం జరిగిన సురక్ష దినోత్సవంలో దేవరకద్ర యువకులు పాల్గొన్నారు. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో దేవరకద్రకు చెందిన యువకులంతా ఎంతో ఉత్సాహంగా ఈ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వారంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రజితరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలి

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం నేడు ఉదయం 10:30 గంటలకు వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. రజక, నాయి బ్రాహ్మణ సోదరులు కార్పెంటర్స్ గోల్డ్ స్మిత్ వర్కర్స్ అండ్ ఓనర్స్ వర్తక సంఘం వ్యాపారులు వాణిజ్య సంఘం వ్యాపారులు మొబైల్ షాప్స్, ఓనర్స్ అండ్ వర్కర్స్ బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎంపీటీసీ భారతికి మెరుగైన వైద్య సేవలు అందించండి

### - యశోద ఆసుపత్రి వైద్యులతో ఎంపీపీ మేఘారెడ్డి



ఎంపీటీసీ భారతిని యశోద ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి, జూన్4, ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన రెండవ ఎంపీటీసీ భారతి నాయక్ ఇటీవల కొంత అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ఆదివారం మలక్‌పేట యశోద ఆసుపత్రికి వెళ్లి ఎంపీటీసీ భారతి నాయక్‌ను పరామర్శించారు. భారతికి మెరుగైన వైద్య సేవలు అందించి త్వరలోనే ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని ఎంపీపీ మేఘారెడ్డి డాక్టర్లను కోరారు.

## మృతుని కుటుంబానికి ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 21వ వార్డులో హరిజనవాడకు చెందిన ద్యారపోగు శ్రీనివాసులు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ బాపన్‌పల్లి వెంకటేష్ వనపర్తి నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి కి సమాచారం అందించడంతో తక్షణమే స్పందించి దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం కౌన్సిలర్ ద్వారా అందజేశారు. కౌన్సిలర్‌తో పాటు మాజీ కౌన్సిలర్ కొండలయ్య, విజయ్, శివ, నాగన్న, సూరి తదితరులు ఉన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్థానిక కౌన్సిలర్ బాపన్‌పల్లి వెంకటేష్

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సురక్ష దివస్ ర్యాలీ



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెట్రో కార్స్, బ్లూకోల్ట్స్ ర్యాలీని ఎస్పి కె. సృజన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా అలంపూర్ ఎమ్మెల్యే విఎం అబ్రహాం, జిల్లా పరిషత్ ఛైర్మన్ కె. సరిత, 10వ బెటాలియన్ కమాండెంట్ రామ్‌ప్రకాష్ హాజరయ్యారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్‌లో పెట్రోకార్స్, బ్లూ కోల్ట్స్ ర్యాలీని అలంపూర్ ఎమ్మెల్యే విఎం అబ్రహాం, జిల్లా పరిషత్ ఛైర్మన్ కె. సరిత, జిల్లా ఎస్పీ కె. సృజన, 10వ బెటాలియన్ కమాండెంట్ రామ్ ప్రకాష్, డిఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, సాయుధదళ డీఎస్పీ పి. ఇమ్మానియేల్ శాంతి కపోతాలను ఎగురవేసి జెండా ఊపిర్యాలీ ప్రారంభించారు. ప్రత్యేక బ్యాండ్ మేళం వాయిద్య శబ్దాలతో వైఎస్ఆర్ చౌక్ నుండి ర్యాలీ ప్రారంభమై సుంకులమ్మమెట్టు, న్యూబస్టాండ్, ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా పిజెపి క్యాంపు ముందు గుండా జమ్మిచెడు వరకు వైభవంగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, యువత, పట్టణ ప్రజలందరు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ కె. సృజన స్వయంగా పోలీస్ ఇన్నోవా వాహనాన్ని నడిపి అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని గత 9 సంవత్సరాలుగా పోలీస్‌శాఖ అందిస్తున్న సేదలను ప్రజలకు తెలియజేసేందుకు ర్యాలీతో పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి పోలీస్ శాఖలో చాలా మార్పులు తీసుకువచ్చారని అత్యున్నత ప్రమాణాలతో కొత్తపోలీస్ స్టేషన్ల, సర్కిల్ ఆఫీసులు, జిల్లా పోలీస్ కార్యాలయాలు నిర్మించడం ద్వారా పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వం సాధించిన కృషి ప్రగతిలో అందరూ భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ సురక్ష దివాస్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం, ఈ కార్యక్రమం కోసం పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషిఅమూల్యమైనదని, వారందరిని అభినందించారు. ర్యాలీలో గద్వాల, అలంపూర్, శాంతినగర్ సిఐలు చంద్రశేఖర్, శ్రీనివాస్, శివశంకర్, ఆర్ఐ నాగేష్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన జోగులాంబ గద్వాల వీరశైవలింగాయత్



వీరశైవ లింగాయత్ మహా ర్యాలీకి వెళ్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, జూన్04 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగే వీరశైవ లింగాయత్ మహార్యాలీ జోగులాంబ గద్వాల జిల్లాలోని పట్టణ మండల గ్రామస్థాయిలో వీరశైవ లింగాయత్‌లు పెద్దఎత్తున వాహనాలతో జిల్లా కేంద్రానికి చేరుకుని శ్రీ భద్రకాళి వీరభద్ర దేవస్థానం నుండి పట్టణ పుర వీధుల్లో ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీలో సంఘనాయకులు ప్రారంభిస్తూ గట్టు సురేష్ జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, గట్టు ఎంపిపి విజయ్‌కుమార్, ధరూర్ గాండ్ల శ్రీధర్, ఆకుల బసవేశ్వర్, బీజాపూర్ ఆనంద్ తదితరులు జెండా ఊపి ప్రారంభిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ఐక్యతకు రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం సముచిత స్థానం రాజకీయ పార్టీలు కనువిప్పు కొరకు వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు నేటికి ఓబిసి రాలేదన్న విద్య, ఉద్యోగ ఉపాధి కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓబిసి సాధన కొరకు వీరశైవలింగాయత్ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే వీరశైవ లింగాయత్ మహార్యాలీ విజవయంతం చేయాల్సిన కర్తవ్యం ఉందని అందుకు హైదరాబాద్ వెళ్తున్నామని వీరశైవ లింగాయత్‌లు ఆర్థికంగా వెనుకబాటుకు గురై లింగాయత్‌లు ఆర్థికంగా వెనుకబాటుకు గురై హోటళ్లలో చిరు వ్యాపారులుగా రైతు కూలీలుగా నిరుపేదలుగా జీవనం కొనసగిస్తున్నారని వీరిని ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిందని కోరారు. మనజాతిని గుర్తించాలంటే నేడు జరిగే వీరశైవ లింగాయత్ మహార్యాలీకి మనమందరం పాల్గొని విజయవంతం కొరకు హైదరాబాద్‌కు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గద్వాల పట్టణం ధరూర్ మండలం కెటిదొడ్డి మండలం గట్టు మండలం మల్దకల్, జిల్లాలోని వీరశైవ లింగాయత్ గద్వాల పట్టణ యువజన సంఘం కార్యదర్శి బీజాపూర్ వీరేష్, యువజన సంఘ నాయకులు శెట్టి అమరేష్, వన్నవాడ రమేష్, బీజాపూర్ మనోహర్, ధరూర్ మంజు, గాజుల రొట్టె మల్లప్ప, అశోక్, నంది సురేష్, పెద్దపల్లి నరెందర్, కొండపల్లి మల్లేష్, గిరిజశంకర్, పవన్ పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన జడ్పీటిసి



**కెటిదొడ్డి, జూన్ 04 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి పండగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను జడ్పీటిసి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బండలాగుడు పోటీలు ప్రారంభించే ముందు జడ్పీటిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోటీలలో పాల్గొని విజయం సాధించే ఎడ్ల జతల యజమానులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి జడ్పీటిసి రాజశేఖర్ రూ.25 వేలు, రెండోబహుమతి సర్పంచ్ సువర్ణమ్మ 20,016 లు, మూడో బహుమతి ఎంపిటిసి గోవింద్‌రెడ్డి 15016, నాలుగో బహుమతి రాయచూర్ అయ్యప్ప 10,016, అయిదో బహుమతి సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి 5016, ఆరోబహుమతి నడిగడ్డ హక్కుల పోరాట సమితి భాస్కర్ 3016లు బహుమతులు అందజేశారు. సౌండ్ సిస్టం దాత నడిగడ్డ పోరాట సమితి నాయకులు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు రఘునాథ్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, ఆర్కె జంబయ్య సాయన్న, ధనుంజయ, పికె మల్లేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు

## రచయితలు సమాజంలో మార్పు తేవాలి

### - వేగుచుక్క పుస్తకావిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



వేగుచుక్క పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కవులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** రచయితలు తమ రచనల ద్వారా సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం ప్రముఖ కవి కే లక్ష్మణ్‌గౌడ్ రచించిన వేగుచుక్క పుస్తకావిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం మాట్లాడారు. కవులు, కళాకారులకు పాలమూరు పుట్టినిల్లన్నారు. ఇప్పటి యువతలో రచలనపై ఆసక్తి తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. తెలంగాణ రాకముందు ఎన్నో అవస్థలు పడ్డామని, కానీ స్వరాష్ట్రంలో ఒక్కొక్కటిగా సమస్యలు అధిగమిస్తూ నేడు దేశంలో ఆదర్శ పాలన అందిస్తున్నామని ఆవిషయాలను కవులు సామాన్య ప్రజలకు తమ రచనల ద్వారా చేరవేయాలన్నారు. దేశంలోనే అతిపెద్ద కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్‌పై రచనలు చేయాలని ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, సాహితీవేత్తలు ఓలేటి పార్వతీశం, మనోహర్‌రెడ్డి, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై పీయూలో నివాళి



పీయూ ఎదుట శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఒప్పంద అధ్యాపకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్4, ప్రభాతవార్త:** ఒడిశాలో రైలు ప్రమాద ఘటనలో సుమారు 300మంది వరకు మృతిచెందడంపై పాలమూరు విశ్వవిద్యాలయంలో సంతాపం ప్రకటించారు. పీయూ ఒప్పంద అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో రైల్వే ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. బాధిత కుటుంబ సభ్యులు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకున్నారు. ఇలాంటి ఘటనలు జరగడందురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడువంగరి భూమయ్య, అధ్యాపకులు రవికుమార్, అర్జున్ కుమార్, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్, గాలన్న, రామ్మోహన్, సూర్యం పాల్గొన్నారు.

## మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చి సేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరి నామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజ లను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధు సూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన వాకిటి శ్రీహరి



**మక్తల్, జూన్ 04 ప్రభాతవార్త:** మక్తల్ మండలం దాసరిదొడ్డి గ్రామ సర్పంచ్ గుల్ల మారెప్ప అనారోగ్యంతో మరణించారు. మరణవార్త తెలుసు కున్న నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్తల్ నియోజకవర్గ నాయకులు వాకిటి శ్రీహరి మృతదేహానికి నివాళర్పించి కుటుంబా నికి సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దాసర్‌దొడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జిఎంఆర్ పరామర్శ

**మమబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కప్పెట గ్రామానికి చెందిన బోయ మహేష్ అనే విద్యార్థి ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మహేష్ పార్థీవదేహం ఆదివారం స్వగృహానికి చేరింది. ఈసందర్భంగా గ్రామానికి చేరుకుని మహేష్ భౌతిక దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో భూత్పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పెద్దమ్మ శంకరమ్మ, నిన్న అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిఎంఆర్ బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. శంకరమ్మ మృతికి సంతాపం తెలియజేశారు.



## వీరస్వామి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం!

**- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి**



**అడ్డాకల్, జూన్4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం బలిదుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మంద వీరస్వామి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఆదివారం బలిదుపల్లి గ్రామానికి చేరుకుని మృతుని భార్య లలితకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుని భార్యతో మాట్లాడుతూ... కుటుంబ సమస్యలు వివరాలు అడిగి తెలుసుకుని ఆమెను ఓదార్చుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ నేనున్నానని ధైర్యం కల్పించారు. అదే విధంగా కుటుంబాన్ని ఆదుకోవడానికి మేమున్నామంటూ ఓదార్చారు. దళితబంధు స్కీమ్ ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీగణేష్, గ్రామఅధ్యక్షుడు సూర్య నరసింహా, నాయకులు వంకని ఆంజనేయులు, యాదయ్య సాగర్, మంగరాయి వెంకటేష్, కర్ణాకర్ గౌడ్, కావలి ఆంజనేయులు, కురుమన్న, కృష్ణయ్య యాదవ్, జానకి రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతనిధి ,జూన్4,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నందున ఈనెల 5వ తేదీన సోమవారం కలెక్టర్ కార్యాలయంలోనిర్వహించే ప్రజావాణిఫిర్యాదుల స్వీకరణ కార్య క్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే ఫిర్యాదుదారులు ఈ విషయాన్నిగమనించాలనివ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు రావద్దని తెలిపారు.

## ఘనంగా ఏరువాక సంబరాలు

**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం ఏరువాక సంరాలను ఆయా గ్రామాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఎద్దుల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా ఎద్దులతో పాటు ఎద్దుల బండ్లను శుభాభిమానంగా అలంకరించి ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఆనందోత్సవాల మధ్య పాల్గొన్నారు. దీంతో గ్రామాలలో ఒక్కసారిగా పండగ సందడి నెలకొంది. దేవరకద్ర మండలం కౌకుంట్లలో పెద్ద ఎత్తున ఎద్దుల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. దీంతో ఎద్దుల బండ్ల ఊరేగింపు ప్రాంతం జన సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎద్దుల బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్ ఎంపిపి తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, జహంగీర్, కురువ బాలు, కెబిఆర్‌గౌడ్, శివకుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దేవరద్రలో కూడాఏరువాక సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దుల బండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలందిస్తాం: రూరల్ ఎస్

**వనపర్తి క్రైమ్, జూన్4, ప్రభాతవార్త:** వనపర్తి మండల ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలందిస్తామని రూరల్ ఎస్ఐ నాగన్న తెలిపారు. ఆదివారం రూరల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... జిల్లాలోని ప్రధాన కార్యాలయాన్ని వనపర్తి రూరల్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని, ఎంతో ప్రాధాన్యత గల రూరల్ పోలీస్ స్టేషన్ అని ఆయన అన్నారు. అర్ధరాత్రి ఏ ఆపద వచ్చినా డయల్100కు కాల్ చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచుతామని ,విధినిర్వహణలో శాంతిభద్రతల దృష్ట్యా ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

## జోరు వర్షంలో ఏరువాక పౌర్ణమి సంబరాలు

**మద్దూరు, జూన్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో జోరు వర్షం కురుస్తున్న సమయంలో గ్రామంలోని ప్రజలు సంతోషంగా ఉల్లాసంగా ఏరువాక పూర్ణిమ సందర్భంగా రైతులు ఎద్దులను అలంకరించి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన ఏరువాక తాడును తెంపారు. ఏరువాక త్రాడు చూడటానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ

**అలంపూర్, జూన్ 04 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నూతన ఎస్సైగా ఎం. రామకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన నూతన ఎస్సైకి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుంచి బదిలీపై మానవపాడ్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై సంతోష్‌ను జిల్లా ఏఆర్‌కు బదిలీ చేశారు.

## మునగాలలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



**ఇటిక్యాల, జూన్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మునగాల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన క్రికెట్ జట్టు విజేతలకు మొదటి బహుమతి 20వేలరూపాయలుదాత సర్పంచ్ జయలక్ష్మి లక్ష్మినారాయణ రెడ్డి, రెండవ బహుమతి జట్టుకు జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి దాత పదివేల రూపాయలు అందించేందుకు ముందుకు రాగా గెలుపొందిన జట్లకు సర్పంచ్ జయలక్ష్మి, జడ్పీటిసి హనుమంతురెడ్డి తరపున గ్రామ నాయకుడు తిమ్మారెడ్డి బహుమతులుఅందజేశారు. సర్పంచ్ జయలక్ష్మిని సన్మానించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**అయిజ, జూన్ 04 ప్రభాతవార్త :** పట్టణంలోని భారత్‌నగర్ కాలనీకి చెందిన శేఖర్‌గౌడ్‌కి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే అబ్రహం నేరుగా లబ్దిదారుని ఇంటికి వెళ్లి వారికి చెక్కును అందజేశారు. అనంతరం వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేదుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. యావత్ భారతావనిలో లేనటువంటి ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు కావడం అదృష్టమన్నారు. వారివెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు, రైతుసంఘం నాయకులు మేకల నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# అట్టహాసంగా కొనసాగుతున్న టీజీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవాలు



టీ.జీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త:** శ్రీశైల మల్లిఖార్జున దైవ సన్నిధిలో ప్రారంభించిన టీజీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవాలు మల్లిఖార్జున అన్నసత్ర సంఘం అధ్యక్షులు మిడిదిడ్డి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి బలుస శ్రీరాములు ఆధ్వర్యంలో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 8.30 గంటలకు గోపూజ, ప్రాత:కాల ఆరాధన, యోగిని మండల ఆరాధన, ఆవాహిత హోమము, రుద్ర పారాయణ పూర్వక సప్తశతీ, పారాయణం, లఘు పూర్ణాహుతి కార్యక్రమాలను సురేష్‌శర్మ ఆధ్వర్యంలో 161 మంది వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. టీజీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భైరెడ్డి శబరి, నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.దిలీపాచారి, జిల్లా ఉపాధ్యక్షులు వేముల శ్రీధర్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు వచ్చిన అతిథులను అధ్యక్షులు మిడిదిడ్డి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి బలుస శ్రీరాములు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించి పట్టు వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య బంధుమిత్రులు, పలువురు సభ్యులు ఉన్నారు.



టీ.జీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

# 50 వసంతాలు పూర్తి చేసుకోనున్న వనపర్తి ప్రభుత్వ (కో - ఎడ్యుకేషన్) డిగ్రీ కళాశాల



వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**వనపర్తి టౌన్, జూన్4, ప్రభాతవార్త:** 1974 సంవత్సరంలో వనపర్తి చుట్టు పక్కల ఉన్న యువతీ యువకులకు ఉన్నత విద్యను అందించుటకువనపర్తి రాజు అయిన రాజ రామేశ్వర్ సహకారంతో వనపర్తి పట్టణంలో పోచిగుట్ట ప్రాంతంలో ఈ కళాశాలను స్థాపించారు. 50 వసంతాలు పూర్తి చేసుకో నున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల. మొదట ఈ కళాశాల పేరు ఆర్ఎన్‌డి (రాణీ లక్ష్మీ దేవమ్మ) డిగ్రీ కళాశాలగా నామ కరణం చేయడం జరిగింది. విద్యా పర్తిగా ప్రఖ్యాతి గావించడానికి కారణం ఈ కళాశాలలో విద్యాభ్యాసాన్ని పూర్తి గావించిన వారు ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారు. వన పర్తిని ఒక చైతన్యవంతమైన ప్రాంతంగా ఎదగడానికి కారణభూతులైనారు. ఆ తరువాత ఈ కళాశాలను 1980 సం.రంలో ప్రభుత్వం తన ఆధీ నంలోకి తీసుకున్నది. ఈ కళాశాలను 2005 సంవత్సరంలో నర్సింగా యపల్లి గ్రామానికి సమీపంలో 21 ఎకరాల సువిశాలమైన మైదానంలోని నూతన భవనంలోకి మార్చబడింది. అప్పటి నుండి ఇప్పటి వరకుఎంతో మందిబడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం జరుగుతున్నది. ఇది ఒక ప్రభుత్వ అనుబంధ కళాశాల, పాలమూరు విశ్వ విద్యాలయ పరిధిలోకి 2008 వ సంవత్సరంలో నుంచి వచ్చింది. అంత వరకు ఉస్మానియా విశ్వ విద్యాలయ పరిధిలో ఉన్నది. సి.బి.సి.ఎస్ విధా నం 2016-2017 సంవత్సరం నుండి మొదలైంది. విద్యార్థులు ఐచ్చి కంగా/ఎంపిక చేసుకున్న కోర్సుల ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుంది. పరస్పర ఆధారిత విషయంలో కోర్సులు కూర్చబడతాయి.

**న్యాక్ గుర్తింపు:** ఉన్నత విద్యలో విద్యా నాణ్యత ప్రమాణాలు పెంపొందించడానికి యు.జి.సి ప్రతి కళాశాలను 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్ఏఏసీ కమిటీచే గుర్తింపు పొందాలని సూచించడం జరిగింది. ఇప్పటి వరకు ఈ కళాశాల మూడు పర్యాయములు ఎన్ఏఏసీచే బి,బి+, బి++ (2.77) సిజీపీఏ పాయింట్స్‌తో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో (పాలమూరు యూనివర్సిటీ) పరిధిలో అగ్రస్థానం పొందడం జరిగింది.



అవార్డు అందుకుంటున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. శ్రీనివాస్

**ఐఎస్‌వో సర్టిఫికెట్:** ఉన్నత విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగు పరిచిన కారణంగా ఈ కళాశాలకు ఐఎస్‌వో 9001:2015 సర్టిఫికెట్ లభించింది.

**గ్రీన్ ఛాంపియన్ అవార్డు:** కళాశాలలోని పర్యావరణ రహితమైన పరిసరాలలో కళాశాల మైదానంలో చెట్లను పెంచినందుకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినందుకు కళాశాలకు తెలంగాణ ప్రభుత్వంచే కళాశాల ప్రిన్సిపాల్ గారికి గ్రీన్ ఛాంపియన్ అవార్డు ఇవ్వడం జరిగింది.

**ఎన్.సి.సి :** తెలంగాణ రాష్ట్రంలోని 8వ బెటాలియన్‌లో భాగంగా, ఈ కళాశాలలో ఎన్.సి.సి యూనిట్ కొనసాగుతుంది. బాలికలు, బాలురకు శిక్షణ ఇచ్చి బి మరియు సి సర్టిఫికెట్లు అందిస్తారు. ఈ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్లు రాష్ట్రస్థాయి , జాతీయ స్థాయి క్యాంపులలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ, శిక్షణఅనంతరం ఆర్మీ,నేవీ,వాయు సాయుధ దళాలలో ఎంపికవుతున్నారు. వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ మూడు జిల్లాలకు కలిపి ఎన్‌సిసి ఉన్న ఏకైక కళాశాల.

**ఎన్ఎస్ఎస్:** ఈ కళాశాలలో నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఉన్నాయి. జాతీయ సేవా పథక విభాగంలో యూనిట్‌కి 100 చొప్పున నాలుగు యూనిట్స్‌కు 400 విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలోని ప్రజలను సామాజిక, అంశాలపై చైతన్య పరుచుటకు ఉద్దేశించడమైనది.

**తెలంగాణ నైపుణ్యాల, జ్ఞాన సమృద్ధి కేంద్రం:** ఈ కళాశాలలో టీఎస్‌కేసీ మెంటర్ విధానం ద్వారా విద్యార్థులలో సృజనాత్మక వైఖరిని పెంపొందించి, ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుంది.

**మహిళా సాధికారక విభాగం:** దీని ద్వారాకళాశాల విద్యార్థినుల విద్యా, సామాజిక సమస్యలకు దిశానిర్దేశం చూపిస్తు విద్యా ఉపాధి అవకాశాలను గుర్తించి తమ జీవితాలకు మార్గ నిర్దేశం చేస్తుంది. ఈ విధంగా మహిళలకు సమస్యలను గుర్తించి సాధికారతకు దోహదం కుట్టుమిషన్, అల్లికలు నేర్పబడును.

**జిమ్ సదుపాయం:** కళాశాల నందు విద్యార్థుల యొక్క దేహదారుఢ్యాన్ని పెంపొందించుటకు జిమ్ సౌకర్యం కలదు.

**మినరల్ వాటర్ ప్లాంట్:** రామకృష్ణ మఠం వారి సౌజన్యంతో కళాశాలలోని విద్యార్థులందరికి పరిశుభ్రమైన మినరల్ వాటర్ సౌకర్యం కల్పించడం జరిగింది.

**గ్రంథాలయం:** కళాశాలలో విశాలమైన గ్రంథాలయం కలదు. 32వేల పుస్తకాలు, డైలీ న్యూస్ పేపర్స్, మ్యాగజైన్స్ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో కలవు.

**సదుపాయాలు:** ఆధునిక పరికరాలతో కూడిన 13 సైన్స్ ల్యాబ్‌లు , 3 కంప్యూటర్ ల్యాబ్స్, 1 టీఎస్‌కేసీ కంప్యూటర్ ల్యాబ్ ఈ రకమైన ఆధునిక ల్యాబ్‌లు కలవు.

**క్రీడా మైదానం:** ఈ కళాశాలలో విశాలమైన క్రీడలకు అనుకూలమైన ఐదు ఎకరాల క్రీడా స్థలం కలదు. విద్యార్థులను మానసికంగా, శారీరకంగా ఉత్సాహభరితంగా ఉంచుటకు జిమ్, షటిల్ సదుపాయం కలదు. ఈ కళా శాల యందు వర్చువల్ క్లాస్‌రూమ్, డిజిటల్ క్లాస్ రూమ్స్ నాలుగు, సెమినార్ హాల్ ఒకటి ,ఈ కళాశాలలో విద్యార్థినులకు ఒక విశ్రాంతి గది కలదు.

**కళాశాలలో దోస్త్ డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ హెల్ప్ లైన్ కేంద్రం...**

వనపర్తి జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ఆన్‌లైన్‌లో జరుగును. దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ) ద్వారా ప్రవేశాలు జరుగును. ఇంటర్, తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థుల సహాయార్థం ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం హెల్ప్ లైన్ కేంద్రం ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ ఇట్టి సదుపాయాన్ని వినియోగించుకోవాలని, 9491167549, 9966005890, 9100660940 లను సంప్రదించాలి.

# మానవత్వం చాటిన డాక్టర్ భైరెడ్డి శబరి

**● దైవదర్శనంకు వెళ్తూ..**

**వృత్తి ధర్మాన్ని చాటుకున్న మహిళా డాక్టర్**



డాక్టర్ భైరెడ్డి శబరి

**అచ్చంపేట, జూన్ 04 ప్రభాతవార్త:** కుటుంబ సభ్యులకు, రక్త సంబంధీకులకు ప్రమాదాలు చోటు చేసుకొని గాయాలపాలైన పట్టించుకోని నేటి సమాజంలో... ఎవ్వరో తెలియని వ్యక్తులు రహదారిపై ప్రమాదానికి గురై అల్లాడుతుంటే తన హృదయం చలించిపోయి కనీసం తన వంతు సహాయం చేసైనా..వారి ప్రాణాలను కాపాడాలనే ఆతృత కొందరికి మాత్రమే ఉంటుంది. రహదారులపై ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకొని ఎంతో మంది క్షతగాత్రులుగా మారితే మరికొందరు విఘాత జీవులుగా పడి ఉన్న చూసి చూడనట్లు మాకెందుకులే అని అక్కడి నుంచి వెళ్లిపోతుంటారు. కానీ మానవ సేవే..మాధవ సేవ అంటూ ప్రమాదానికి గురై విలవిలలాడుతున్న క్షతగ్రాతులు తమకు ఎలాంటి సంబంధం లేకున్న మానవత్వంతో పలుకరించి గాయాలకు తగిన చికిత్స చేస్తూ మరో వాహనాన్ని పిలిపించి లేదా తన వాహనంలో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడే సహృదయం కొందరికి మాత్రమే ఉంటుంది. ఆదివారం వంగూరు మండలం తిరుమలగిరి గ్రామ సమీపంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలు పలువురికిగాయాలయ్యాయి. అదే సమయంలో శ్రీశైల మల్లిఖార్జున సన్నిధిలో నిర్మించిన టీజీ.లక్ష్మి వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవ వేడుకలకు హాజరవుతున్న బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భైరెడ్డి శబరి సంఘటన స్థలానికి చేరుకోగానే రోడ్డుపై పడి ఉన్న క్షతగాత్రులను చూసి చలించిపోయి తాను వెళ్తున్న పనికి ఆలస్యమవుతున్నప్పటికి కూడా మానవతా హృదయంతో విధి నిర్వహణను గుర్తు చేసుకొని ప్రథమ చికిత్స నిర్వహించి క్షతగాత్రులను ఆసుపత్రికి తన వాహనంలో తరలించారు. భైరెడ్డి శబరి వృత్తిరీత్య వైద్యురాలు. తాను చదువుకున్న వైద్య వృత్తితో రహదారిపై ప్రమాదానికి గురైన క్షతగ్రాతులకు వైద్య సేవలను అందించి ఎలాంటి ఇబ్బందులు లేవని గమనించి తోటి వారి సహాయంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తన వాహనంలో తరలించి మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంలో ప్రయాణీకులు, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు మాకెందుకులే అని అనుకోకుండా ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్న క్షతగాత్రులకు తోడ్పాటు నందించి సమీపంలోని ఆసుపత్రులకు తరలించి కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మానవతా హృదయంతో సేవలందించి ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉండాలని ఆమె కోరారు.



క్షతగాత్రులను వాహనంలో తరలించేందుకు తీసుకెళ్తున్న డాక్టర్ భైరెడ్డి శబరి

## ఎద్దుల బండ్ల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల అందజేత



**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం, జినుగురాల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి గుడిదగ్గర ఎడ్ల బండ్లతో ప్రదర్శన చేసిన తర్వాత ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గొల్ల ఖతల్, రెండవ బహుమతి హరిజ్‌బాబులు గెలుపొందారు. ఈ బహుమతులను గ్రామ సర్పంచ్‌శ్యాంసుందర్‌రెడ్డి ప్రధానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామయువకులు తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దేవరకద్ర, జూన్ 04 ప్రభాతవార్త :** దేవరకద్ర సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై వెంకటేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన నరసింహ (45) అనేవ్యక్తి మహబూబ్‌నగర్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలోని దేవరకద్ర సమీపంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతుని శవాన్ని పోస్టుమార్టం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ సంఘటనపై ఆదివారం రాత్రి వరకు పోలీసులు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

**డోకూర్‌లో విషాదం:** రోడ్డు ప్రమాదంలో డోకూర్ గ్రామానికి చెందిన నరసింహ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏరువాక పౌర్ణమి రోజు ఈసంఘటన జరగడంతో గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.

## మంత్రి తలసానిని కలిసిన ఎమ్మెల్యే

**అలంపూర్, జూన్ 04 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అలంపూర్ ఎమ్మెల్యే డా.వీఎం అబ్రహం ఆదివారం కలిశారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అలంపూర్ ఎమ్మెల్యే డా.వీఎం అబ్రహాం ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మాదాసి కుర్వ సంఘం 7 మండలాల నుంచి పెద్ద ఎత్తున మంత్రి కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాదాసి కుర్వలకు గొర్రెల పంపిణీలో భాగంగా 32,500ల యూనిట్లు మంజూరు చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మాదాసి కుర్వ సంఘం వారికి సి. లిస్ట్‌లో గొర్రెల పంపిణీలో భాగంగా 1600ల యూనిట్లు మంజూరయ్యాయి. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 లేక 6 రోజులలో గొర్రెలను పంపిణీ చేస్తామని లబ్దిదారులు డిడిలు కట్టుకోవాలని కోరారు. అలాగే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చరవాణిలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ జిల్లాలో ఐదు రోజులలో డిడిలు కట్టిన వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకపురం, మనోపాడు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జల్లాపురం వెంకటేశ్వర్లు, ఏడు మండలాలనుంచి పెద్ద ఎత్తున మాదాసి కుర్వ సంఘం వారు పాల్గొన్నారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సన్మానిస్తున్న దృశ్యం

# అది మనీ కేటగిరీ!

- ◆ బీటెక్‌లో జోరుగా బీ కేటగిరి సీట్ల అమ్మకాలు?
- ◆ యాజమాన్య దోపిడీ రూ.800 కోట్లుగా అంచనా
- ◆ ప్రతిభను పక్కన పెట్టి డబ్బులిచ్చినోళ్లకే అవకాశం
- ◆ ఏటా హెచ్చరికలకే ఉన్నత విద్యా మండలి పరిమితం



ఫైల్

**వనపర్తి విద్యా విభాగం, జూన్4, ప్రభాతవార్త:** వేలం ఒక్కటే తక్కువ...ఎవరు ఎక్కువ డబ్బులిస్తే వారికే బీటెక్ సీట్లు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల్లో బీ కేటగిరి సీట్ల అమ్మకాల పరిస్థితి ఇది. ప్రతి సంవ త్సరం ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల నుండి అదనంగా రూ.800 కోట్లకుపైగా వసూలు చేస్తున్నట్లు అంచనాకన్వీనర్ కోటా కౌన్సి లింగ్ మొదలవ్వకుండానే అప్పుడే అనేక కళాశాలల్లో సీట్ల విక్రయాలు పూర్త యినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని బీటెక్ సీట్లలో 70శాతం కన్వీనర్ కోటా కింద ప్రభుత్వమే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బీ కేటగిరీగా పిలుస్తారు. వాటిని కళాశాలల యాజమా న్యాలే నింపుకొంటాయి. అందులోను సగం సీట్లను జేఈఈ మెయిన్స్ , ఎంసెట్ ర్యాంకులు, చివరగా ఇంటర్ మార్కులను పరిగణలోకి తీసుకుని మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులనే తీసుకోవాలి. మిగిలిన సగం సీట్లను ఎన్ఆర్ఐ కోటా కింద భర్తీ చేయాలి. వాటికి ఏడాదికి 5వేల అమెరికన్ డాలర్లు (రూ.4.12 లక్షలు) ఫీజుగా తీసు కోవాలి. ఈ కోటాలో చేరేందుకు ఎవరూ రాకుంటే వాటిని కూడా యాజ మాన్య కోటాలోకి మార్చి భర్తీ చేయాలి. కేవలం మూడు నాలుగు కళాశాలలు మాత్రమే యాజమాన్యకోటాలో సగం సీట్లను మెరిట్ ఆధారంగా ఇస్తున్నాయి. జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణులై మంచి స్కోర్ సాధించిన విద్యార్థులకు వాటిలో సీట్లు దక్కుతున్నాయి. కానీ రాష్ట్రంలో 95 శాతానికి పైగా కళాశాలలు నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. వాస్తవానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కాల పట్టిక ప్రకటిస్తేనే మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు దరఖాస్తులను స్వీకరించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా జరుగుతుంది.

**20వేల మంది చేరిక:** రాష్ట్రంలోని 16 ప్రభుత్వ , 160 ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 1.10 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 80వేలు, యాజమాన్య కోటాలో 30వేల సీట్లు ఉంటాయి. మొత్తం మీద 75వేల మంది బీటెక్‌లో చేరుతుండగా అందులో మేనేజ్‌మెంట్ కోటా కింద ప్రవేశాలు పొందేవారు 20వేల వరకు ఉంటున్నారు. గతంలో ఆ సంఖ్య 16వేలే ఉండేది. రెండేళ్లుగా కంప్యూటర్ సైన్స్, సంబంధిత బ్రాంచి సీట్లు పెరగడంతో వాటికి విద్యార్థుల నుంచి డిమాండ్ పెరిగింది. సగటున ఒక్కో సీటుకు రూ.5లక్షలు అనుకున్నా 20వేల మంది నుండి రూ.1000కోట్లు దోపిడి సాగుతుంది. కనిష్టంగా రూ.4 లక్షలు అనుకున్నా రూ.800కోట్లు అక్రమంగావసూలుచేస్తున్నారు. ఆమొత్తాన్ని నగదురూపంలోనే తీసుకుంటున్నారు.

**కట్టడి చేసే దిశగా చర్యలు శూన్యం...**

30 శాతం సీట్లను యాజమాన్యాలే భర్తీ చేసుకునేలా కోర్టు తీర్పులున్న మాట వాస్తవమే. కానీ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేయడానికి వీల్లేదు. జేఈఈ మెయిన్స్‌లో మంచి స్కోర్ పొందిన వారు సైతం ఎక్కడ తమకు సీట్లు దక్కవేమోనని అప్పులు తెచ్చి మరీ సీట్లు కొనుక్కుంటున్నారు. కళాశాలల యాజమాన్యాల్లో అన్ని రాజకీయ పార్టీల వారు ఉండడంతో ప్రభుత్వం సైతం కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం (2023-24) మేనేజ్‌మెంట్ కోటా దోపిడీకి చెక్ పెడతామని నిరుడు ఉన్నత విద్యా మండలి చెప్పినా ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు శూన్యం. యాజమాన్యాల దోపిడీపై ప్రతియేటా విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తున్నా శాశ్వత పరిష్కారానికి ఉన్నత విద్యా మండలి చొరవ తీసుకున్న దాఖలాలు లేదు. కనీసం గత విద్యా సంవత్సరం యాజమాన్య కోటా కింద భర్తీ అయినట్లు సీట్ల సంఖ్యను కూడా ఇప్పటి వరకు బయటపెట్టకపోవడం గమనార్హం.